సాక్షి
ఏలూరు
గురువారం । 11 । జనవరి । 2024



ధర్మ ప్రచార మహోత్సవాలు

తాడేపల్లిగూడెం బలుసులమ్మ ఆలయంలో ఈనెల 12 నుంచి ఫిబ్రవరి 29 వరకు ధర్మ ప్రచార మహోత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి కొట్టు తెలిపారు. 8లో ▸



భారీగా తాబేళ్ల పట్టివేత

నాటు తాబేళ్లను తరలిస్తున్న ముఠా తాబేళ్లతో నింపిన బస్తాలను వదిలి పరారైన ఘటన కలిదిండి మండలం సానారుద్రవరంలో చోటుచేసుకుంది. 8లో ▸



శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చినవెంకన్నకు బుధవారం నిర్వహించిన గ్రామోత్సవం నేత్రపర్వంగా సాగింది. ప్రత్యేక పూజలు జరిగాయి.

న్యూస్‌రీల్

ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్

నూజివీడు: నూజివీడు ట్రిపుల్‌ఐటీకి చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొని ప్రదర్శన కళల విభాగంలో ప్రతిభ చాటారు. జానపద బృందగానం విభాగంలో వై.సుప్రియ బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఈ బృందం ఈనెల 12 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే 27వ యువజనోత్సవాల్లో పాల్గొంటుంది. వీరిని డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్ అభినందించారు.

నేడు ఏలూరులో 'సామాజిక సమతా సంకల్పం'

ఏలూరు(మెట్రో): విజయవాడలో 125 అడుగుల బీఆర్ అంబేడ్కర్ 'సామాజిక న్యాయ మహాశిల్పం' ఆవిష్కరణ సందర్భంగా 'సామాజిక సమతా సంకల్పం' ఏలూరు జిల్లా సమావేశాన్ని గురువారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్టు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ జీవిత చరిత్రను తెలిపేలా ఛాయాచిత్ర ప్రదర్శన, పుస్తక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తూ ఫ్లెక్సీ బ్యానర్‌పై సంతకం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

లైసెన్సుల జారీకి గడువు పెంపు

ఏలూరు(మెట్రో): ఆర్కిటెక్ట్, ఇంజినీర్, సర్వేయర్-1 సర్వేయర్-2లకు ఎల్‌టీపీ కొత్త లైసెన్సుల జారీ, పాత లైసెన్సుల రెన్యూవల్ గడువును ఈనెల 17 వరకు పొడిగించినట్టు డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. జిల్లాలోని 27 మండలాల పరిధిలో లేఅవుట్లు, భవన నిర్మాణ ప్లానులు తయారుచేయడం, పనుల పర్యవేక్షణ నిమిత్తం 2024కు గాను కొత్త లైసెన్సుల జారీ, పాత లైసెన్సులను రెన్యూవల్‌కు గడువును పొడిగించారన్నారు. వివరాలకు సెల్ 9182327008, 9848582395 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జిల్లా పరిశ్రమల అధికారిగా మంగపతిరావు



భీమవరం(ప్రకాశం చౌక్): పశ్చిమగోదావరి జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా యు.మంగపతిరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతిపై ఇక్కడకు జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా వచ్చారు. జిల్లా పరిశ్రమల అధికారిగా పనిచేస్తున్న ఉయ్యాల ఆదిశేషు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది ఏలూరు జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా నియమితులై బదిలీపై వెళ్లారు.

ఆన్‌లైన్‌లో ఉపాధి నమోదు

ఏలూరు(మెట్రో): నిరుద్యోగ యువత ఎక్కడి నుంచైనా ఎంప్లాయిమెంట్ నమోదును ఆన్‌లైన్ ద్వారా చేసుకునే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలు / మోడల్ కెరీర్ సెంటర్ల ద్వారా అందించే సేవలను భారత ప్రభుత్వ నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) పోర్టల్‌తో ఆన్‌లైన్‌లో అనుసంధానించడమైందన్నారు. ఈ ఆన్‌లైన్ సేవలు (ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యూవల్, అదనపు అర్హతల నమోదు) సులభరీతిన ఎంప్లాయిమెంట్ డాట్ ఏపీ డాట్ జీఓవీ డాట్ ఇన్ ద్వారా అందిస్తున్నామన్నారు. పైన పేర్కొన్న సేవలు, అన్ని జిల్లాల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలు / మోడల్ కెరీర్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, మొబైల్ ద్వారా కూడా పొందవచ్చన్నారు. సంబంధిత జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం అధికారి వారి అభ్యర్థనను ఆమోదించిన పిదప ఎస్ఎంఎస్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ తెలియజేస్తారన్నారు.

విజిలెన్స్ దాడులు

పోలవరం రూరల్: గూటాలలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు విజిలెన్స్ సీఐ పి.శివరామకృష్ణ తెలిపారు. బుధవారం తనిఖీలు నిర్వహించగా కె.వీరకృష్ణ ఆంజనేయులు అనే వ్యక్తి ఇంటి వద్ద 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ చేసినట్టు గుర్తించామన్నారు. విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. సీఎస్ డీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తలమానికం అంబేడ్కర్ విగ్రహం

- విజయవాడలో విగ్రహ ఏర్పాటుపై హర్షం
- ఈనెల 19న సామాజిక న్యాయ మహా శిల్పం పేరుతో ఆవిష్కరణ
- జిల్లాలో సంతకాల సేకరణ.. పోస్టర్ల ఆవిష్కరణ

ఏలూరు (టూటౌన్): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం దేశానికే తలమానికం అంటూ అంబేడ్కర్ వాదులు, దళిత నాయకులు, ఆయా వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. ఈనెల 19న విజయవాడ స్వరాజ్య మైదానంలో అంబేడ్కర్ స్మృతివనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దాదాపు రూ.400 కోట్ల వ్యయంతో 20 ఎకరాల విశాల ప్రాంగణంలో అంబేడ్కర్ స్మృతి వన నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని ఏర్పాటు చేసింది. అంబేడ్కర్ భావజాలంతో పాలన సాగిస్తున్న సీఎం జగన్ అందరివాడైన అంబేడ్కర్ స్మృతి వనాన్ని అన్ని సదుపాయాలతో



ఏలూరులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని, నాయకులు



అంబేడ్కర్ ఫ్లెక్సీపై సంతకం చేస్తున్న దృశ్యం

ఏర్పాటు చేయడంపై వివిధ వర్గాల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబేడ్కర్ స్మృతి వనంలో అంబేడ్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కైలైటింగ్, ఫౌంటేన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంపై సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నారు. .

నేడు ప్రత్యేక కార్యక్రమం

ఈనెల 19న విజయవాడలో అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ సందర్భంగా సామాజిక సమతా సంకల్పం పేరుతో ఏలూరు జిల్లా సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ జీవిత చరిత్ర తెలియజేసే ఛాయా చిత్ర ప్రదర్శన, పుస్తక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం పోస్టర్ల ఆవిష్కరణ, అంబేడ్కర్ ఫ్లెక్సీలపై సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలు జరిగాయి.

విజయవంతానికి పిలుపు

ఏలూరు టౌన్: సీఎం జగన్ చేతులమీదుగా ఈనెల 19న విజయవాడలో అంబేడ్కర్ న్యాయశిల్పం ఆవిష్కరణ కార్యక్రమం జరగనుందని, విజయవంతం చేయాలని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని పిలుపునిచ్చారు. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఎస్సీ, బీసీ, మైనార్టీ నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్యక్రమ సన్నాహాలపై చర్చించారు. విగ్రహావిష్కరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ సామాజిక సాధికారతకు కృషి చేస్తున్నారన్నారు. ఏలూరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అభిమానులు, కేడర్ కార్యక్రమానికి తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, కో-ఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్‌గురునాథ్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పొలిమేర దాసు, కార్పొరేటర్లు ఇమ్మానియేలు జయకర్, జిజ్జువరపు విజయ నిర్మల, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కల నెరవేరింది



విజయవాడ నడిబొడ్డున సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు చారిత్రాత్మక విషయం. కేవలం మాటలతో కాకుండా చేతలతో చేసి చూపించిన ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. 2013లోనే ఉమ్మడి రాష్ట్రంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుచేయాలని కోరాం. ఆ కల నేడు నెరవేరింది.

–కొరబండి బాబూరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, దళిత మహాసభ, ఏలూరు

అందరూ తరలిరావాలి



ఈనెల 19న విజయవాడ కార్యక్రమానికి కుల,మత, పార్టీలకతీతంగా ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలి. ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ తరలిరావాలి. బడుగు బలహీన వర్గాల వారు అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి.

– డాక్టర్ మెండెం సంతోష్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, ఏలూరు

అంబేడ్కర్ వారసుడు జగన్



రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర పేదలకు సంక్షేమ ఫలాలు అందించటమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిజమైన అంబేడ్కర్ వారసుడు. అంబేడ్కర్ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి సీఎం జగన్. ఈ నెల 19న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలి.

– పెరికె వరప్రసాదరావు, చైర్మన్, జాతీయ దళిత జేఏసీ, ఏలూరు

ఆశయాలు నెరవేర్చే దిశగా..



రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా నిమ్నజాతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనలు నెరవేర్చే దిశగా సీఎం జగన్ పాలన సాగించడం అభినందనీయం. చివరి పేదవాడి వరకూ సంక్షేమ ఫలాలు అందాలనే అంబేడ్కర్ ఆలోచన సీఎం జగన్ పాలనలో నెరవేరుతోంది.

– డాక్టర్ పొలిమేర హరికృష్ణ, జాతీయ సీనియర్ ఎస్సీ నాయకులు, ఏలూరు

పొగాకు రైతుల శ్రేయస్సుకు కృషి

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): ఉత్తమ యాజమాన్య పద్ధతిలో పొగాకు సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఐసీఏఆర్ సీటీఆర్‌ఐ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషుమాధవ్ అన్నారు. జీలుగుమిల్లి ఐసీఏఆర్ కేంద్రీయ పొగాకు పరిశోధన కేంద్రంలో ఉత్తర ప్రాంత తేలిక నేలల పరిధిలో పొగాకు బోర్డు టెక్నికల్ సిబ్బందికి పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీటీఆర్‌ఐ, పొగాకు బోర్డు సంయుక్తంగా రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నాయని చెప్పారు. అనునిత్యం రైతులతో పొగాకు బోర్డు సిబ్బంది మమేకమై పనిచేయాలన్నారు. సీటీఆర్‌ఐ ఆర్ఎస్ హెడ్ డాక్టర్ వై.సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీటీఆర్‌ఐ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎల్‌కే ప్రసాద్, డాక్టర్ కె.సరళ, డాక్టర్ కె.కృష్ణ తదితరులు పొగాకు అమ్మకం వరకూ గల వివిధ దశలను, విజ్ఞానాన్ని వివరించారు. కార్యక్రమంలో సీటీఆర్‌ఐ సిబ్బంది ఎం.వెంకటేష్, టి.వెంకటేష్, ఎస్.సింహాచలం, టి.రమేష్, వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే సీటీఆర్‌ఐ బృందం పొగాకు పంటలను పరిశీలించింది.



పొగాకు పంటను పరిశీలిస్తున్న అధికారులు

నేర నియంత్రణకు చర్యలు

ఏలూరు టౌన్: జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామనీ, చట్టాన్ని అతిక్రమించి అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు పోలీస్ సబ్‌డివిజన్ల పరిధిలో అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులు బుధవారం విజిబుల్ పోలీసింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను చేపట్టారు. నిబంధనలు అతిక్రమించిన పలువురిపై కేసులు నమోదు చేశారు. నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామనీ వాహన తనిఖీలు చేస్తూ అక్రమ రవాణాను అడ్డుకుంటున్నామని ఎస్పీ చెప్పారు. మద్యం అక్రమ రవాణా, నాటుసారా, గంజాయి, మత్తుపదార్థాలు, గుట్కా, ఖైనీలను రవాణా, విక్రయాలపై నిఘా ఉంచామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను రక్షించుకునేందుకు వాహనచోదకులు హెల్మెట్ వినియోగించాలని సూచించారు. వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతూ ప్రమాదాల బారిన పడవద్దని జిల్లా ఎస్పీ కోరారు.



ఏలూరులో విజిబుల్ పోలీసింగ్‌లో అధికారులు

నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికలను నిష్పక్షపాతంగా, తటస్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. మంగళవారం విజయవాడలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశంలో చర్చించిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నూరు శాతం స్వచ్ఛమైన, దోషరహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే దిశగా ఓటర్లను అవగాహన కలిగించే సీప్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, తదితర పంపిణీకి సంబంధించి ఎన్నికల నియమావళికి ఉల్లంఘించే వాటిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే 50 వేల లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన పనులు రెండు వారాల్లో పూర్తిచేస్తామన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల కోసం కుర్చీలు కూడా ఏర్పాటుచేస్తామన్నారు.



రాజకీయ పక్షాల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు

పోలింగ్ శాతం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2023 జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన యువత 11 వేల ఓటర్లుగా ఉండగా దానిని ప్రస్తుతం 36 వేలకు తీసుకువెళ్లామన్నారు. జిల్లాలో ఫాం-6,7,8 ద్వారా 3,14,832 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు 2,84,143 దరఖాస్తులను పరిష్కరించి 14,894 తిరస్కరించామన్నారు. ఫాం-6 కింద 4,861, ఫాం-7 కింద 6,460, ఫాం-8 కింద 4,709 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. వీటిని పరిష్కరించి ఈనెల 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే వరకు ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అవకాశం ఉంటుందన్నారు. ఈనెల 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేసినా ఎన్నికల నామినేషన్ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సప్లిమెంట్ ఓటర్ల జాబితా కింద ప్రకటిస్తామన్నారు. సవరణ ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రో కబడ్డీ పోటీలు అభినందనీయం

తణుకు అర్బన్: మూడు జిల్లాల ప్రో కబడ్డీ పోటీలు తణుకులో నిర్వహించడం అభినందనీయమని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి యలమరెడ్డి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కృష్ణా, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహించిన ప్రో కబడ్డీ పోటీలు బుధవారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కారుమూరి మాట్లాడుతూ క్రీడాపోటీల నిర్వహణకు తన సహకారం ఉంటుందన్నారు.



విజేతకు బహుమతి అందిస్తున్న మంత్రి కారుమూరి

సంప్రదాయ ఘుమఘుమలు

సున్నుండలోయ్.. పోకుండలోయ్!

- సంక్రాంతి పిండి వంటల తయారీలో గృహిణులు బిజీ
- స్వీట్ స్టాల్స్‌లోనూ భారీగా ఆర్డర్లు
- రూ.12 కోట్లకు పైనే వ్యాపారం
- విదేశాల్లోని బంధువుల కోసం ప్రత్యేకంగా తయారీ

సాక్షి, భీమవరం: స్వీట్లలో వెరైటీలు ఎన్నొచ్చినా సంక్రాంతి వస్తోందంటే తెలుగునాట ప్రతి ఇల్లు సంప్రదాయ పిండి వంటలతో ఘుమఘుమలాడుతుంటుంది. సంక్రాంతి సమీపిస్తున్న నేపథ్యంలో గృహిణులంతా సున్నుండలు, పోకుండలు, అరిసెలు, కజ్జికాయలు, జంతికలు, చల్లగుత్తులు వంటి పిండి వంటల తయారీలో బిజీ అయిపోయారు. కోవా, కలకండ, డ్రైఫ్రూట్స్ పోకుండలు, కజ్జికాయలు వంటి ఆధునిక పిండి వంటలు సైతం సంక్రాంతి వంటకాల్లో చేరి మరింత మాధుర్యాన్ని అందిస్తున్నాయి. పేద, ధనిక తారతమ్యం లేకుండా పల్లెల్లో ప్రతి ఇంటా పిండివంటల తయారీకి ప్రాధాన్యమిస్తారు. స్థోమత మేరకు జంతికలు, సున్నుండలు, బెల్లం ఉండలు, చల్లగుత్తులు, పోకుండలు, రవ్వ లడ్డూలు, పొంగడాలు, అరిసెలు, మైసూర్‌పాక్, కారపు బూందీ తదితర వెరైటీలు చేస్తుంటారు. కొత్తగా వివాహం జరిగిన ఇళ్లలో పిండి వంటల తయారీ మరింత సందడిగా ఉంటుంది. పండుగకు వచ్చే కొత్త అల్లుళ్ల కోసం ఎన్నో రకాల వంటలు సిద్ధం చేస్తుంటారు. దూరప్రాంతాల నుంచి పండుగకు వచ్చిన తమ కుటుంబ సభ్యులు, బంధువులకు తిరిగి వెళ్లే సమయంలో వాటిని అందిస్తుంటారు. కొందరు దేశ విదేశాల్లో ఉన్న తమ వారికి ప్రత్యేకంగా పిండి వంటలు తయారుచేసి పంపుతుంటారు.



సంక్రాంతి పిండి వంటల తయారీలో మహిళలు



సిద్ధమైన సంక్రాంతి పిండి వంటలు

ఆర్డర్లే.. ఆర్డర్లు : ఇళ్ల వద్ద పిండి వంటలు తయారు చేసుకునే తీరిక లేక స్వీట్స్ షాపుల్లో కొనుగోలు చేస్తున్న వారి సంఖ్య పట్టణాల్లో పెరుగుతోంది. ఏడాది పొడవునా బెంగాలీ, కలకండ, కోవా, కాజూ పేస్ట్ తదితర వెరైటీ స్వీట్స్ తయారుచేసే స్వీట్స్‌షాపుల నిర్వాహకులు సంక్రాంతి పండుగల్లో సంప్రదాయ పిండి వంటల తయారీకి ప్రాధాన్యమిస్తున్నారు. పోకుండలు, కజ్జికాయలు, కోవా, కలకండ, డ్రైఫ్రూట్స్ బూరెలతో సంప్రదాయ పిండి వంటల్లో ఆధునికతను జోడిస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, నరసాపురం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం తదితర చోట్ల పేరొందిన స్వీట్స్ షాపులతోపాటు చిన్న షాపుల్లోనూ సంక్రాంతి పిండి వంటల తయారీ ఎక్కువగా కనిపిస్తోంది. గ్రామాల్లో కేటరింగ్ నిర్వాహకులు, స్వీట్స్ తయారీదారులకు పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తున్నాయి. భీమవరం మండలం చినఅమిరం, కాళ్ల మండలం కోపల్లె, ఆకివీడు మండలం ఐ.భీమవరం, సిద్ధాపురం, యలమంచిలి మండలం కలగంపూడి తదితర చోట్ల ఇళ్ల వద్ద మహిళలు సంక్రాంతి పిండి వంటల తయారీ ద్వారా ఉపాధి పొందుతున్నారు. చెరువులు, హేచరీలు, వివిధ సంస్థల్లో పనిచేసే సిబ్బందికి పండుగ కానుకగా ఇచ్చేందుకు స్వీట్స్ ఆర్డర్లు ఎక్కువగా వస్తున్నాయని తయారీదారులు అంటున్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆర్డర్లు ఎక్కువగా ఉన్నాయని, సంక్రాంతి రోజుల్లో రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు సంక్రాంతి పిండి వంటల వ్యాపారం జరుగుతోందంటున్నారు. జిల్లాలో రూ.12 కోట్లకు పైనే వ్యాపారం జరుగుతుందని అంచనా.

ఆర్డర్లు ఎక్కువగా వస్తున్నాయి



సంక్రాంతి పండుగలకు గతంతో పోలిస్తే ఇళ్ల వద్ద తయారీ తగ్గింది. ఈ ఏడాది ఆర్డర్లు ఎక్కువగా ఉన్నాయి. స్థానికంగానే కాకుండా దూరప్రాంతాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉన్నాయి.

– ఉద్దరాజు సీతాదేవి, ఐ.భీమవరం, ఆకివీడు మండలం

సంప్రదాయ పిండి వంటలకు డిమాండ్



సంక్రాంతి సీజన్ కావడంతో జంతికలు, సున్నుండలు, అరిసెలు తదితర సంప్రదాయ పిండి వంటల్ని అధికంగా అడుగుతున్నారు. అందుకే వాటి తయారీకి అధిక ప్రాధాన్యమిస్తున్నాం.

– వత్సవాయి ఆశ, కలగంపూడి, యలమంచిలి మండలం

క్రికెట్ రాష్ట్ర జట్టుకు ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత ఏడాది నిర్వహించిన అంతర్ జిల్లా క్రికెట్ పోటీల్లో పట్టణంలోని ఏఎీఎస్ఎన్ మునిసిపల్ హైస్కూల్ విద్యార్థి షేక్ సమీరుద్దీన్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు హెచ్ఎం ఆర్.విష్ణుమూర్తి బుధవారం చెప్పారు. ఈ నెల 16 నుంచి పాట్నాలో జరిగే జాతీయ క్రికెట్ పోటీల్లో ఆడనున్నట్లు తెలిపారు. మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, పాఠశాల పీడీ పేర్రాజు విద్యార్థి షేక్ సమీరుద్దీన్‌ను అభినందించారు.

FORM NO.14
(See Regulation 33(2))
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No.1148 of 2019 in OA No.230 of 2019
Union Bank of India (e-Corporation Bank),
Main Branch, Eluru, W.G. District
Versus
Mr. Boyapati Subramanyam Chowdary & another
To
(CDR-1) Mr. Boyapati Subramanyam Chowdary, S/o Sri Rama Mohana Rao, Flat No.308, Sai Kyathi Residency, Near Old Venkatarama Theatre, RR Peta, Eluru, West Godavari District-534002.
(CDR-2) Mrs. Jasti Siva Kumari, W/o Sri Venkata Naga Raju, Flat No.308, Sai Kyathi Residency, Near Old Venkatarama Theatre, RR Peta, Eluru, West Godavari District-534002.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/230/2019 an amount of Rs.12,84,474/- (a) Rs.2,29,528/- for the A/c. No.CCCK/01/140071 & b) Rs.10,54,946/- for the A/c. No.560941000206200] along with pendentelite and future interest @ 12.25% p.a. with monthly rests w.e.f. 07/03/2019 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 23.01.2024 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date12/12/2023
(B.N.S.V.S.K. BANGARRAJU), Recovery Officer

భారీగా తాబేళ్ల పట్టివేత


సానారుద్రవరంలో తాబేళ్ల బస్తాలను పరిశీలిస్తున్న పోలీసు, అటవీ శాఖాధికారులు


కొల్లేరు డ్రెయిన్‌లో తాబేళ్లను విడిచిపెడుతున్న దృశ్యం

కైకలూరు/కలిదిండి: నాటు తాబేళ్లను తరలిస్తున్న ముఠా తాబేళ్లతో నింపిన బస్తాలను వదిలి పరారైన ఘటన కలిదిండి మండలం సానారుద్రవరంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. కైకలూరు అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం సానారుద్రవరం గ్రామ రహదారి సమీపంలో బస్తాలు పడి ఉన్నాయని, అవి కదులుతున్నాయని కలిదిండి పోలీసులకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన పోలీసులు అక్కడకు చేరుకునేసరికి ఎవరూ లేరు. బస్తా మూటలను విప్పి చూడగా అందులో నాటు తాబేళ్లు కనిపించాయి. కైకలూరు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో డెప్యూటీ ఫారెస్టు ఆఫీసరు సూర్యప్రకాష్, ఫారెస్టు బీటు ఆఫీసరు కావడి వెంకన్న సిబ్బందితో వచ్చి తాబేళ్లను స్వాధీనం చేసుకుని కైకలూరు సమీపంలోని డ్రెయిన్‌లో కొల్లేరు పర్యావరణ అభివృద్ధి కమిటీ చైర్మన్ సుబ్బారావు సమక్షంలో విడిచిపెట్టారు. డీఆర్వో సూర్యప్రకాష్ మాట్లాడుతూ మొత్తం 46 బస్తాలలో వివిధ సైజులలో 350 తాబేళ్లను గుర్తించామన్నారు. పర్యావరణంలో తాబేళ్లకు విశిష్ట స్థానం ఉందన్నారు. వీటిని రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జిల్లా స్కౌట్ ట్రైనర్‌గా నాగేశ్వరరావు



కామవరపుకోట: భారత స్కౌట్ జిల్లా ట్రైనర్‌గా రావికంపాడు జెడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు బిరుదుగట్ల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నట్లు నాగేశ్వరరావు బుధవారం విలేకరులకు చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కౌట్ యూనిట్స్ ఏర్పాటు చేసి, విద్యార్థుల ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేముల నాగేశ్వరరావు, హెచ్ఎం ఉమ్మడి భీమరాజు, ఎంపీటీసీ సభ్యులు అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు ప్రసాద్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, కోటగిరి శ్రీకాంత్, శ్రీనివాసరెడ్డి ఆయనను అభినందించారు.

12 నుంచి ధర్మ ప్రచార మహోత్సవాలు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడి


మహోత్సవాల కరపత్రాలను విడుదల చేసిన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంతో దేవదాయ శాఖ నిర్వహణలో ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలోని బలుసులమ్మ ఆలయ ప్రాంగణంలో జనవరి 12 నుంచి ఫిబ్రవరి 29 వరకు ధర్మ ప్రచార మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. పట్టణంలోని శ్రీబలుసులమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మంత్రి కొట్టు మాట్లాడారు. ఈ నెల 12న విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి కల్యాణం, 13న శ్రీకనకదుర్గ అమ్మవారికి ఖడ్గమాల, కుంకుమార్చన, 19న శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబిక శ్రీకాళహస్తీశ్వరస్వామి కల్యాణం, 20న శ్రీకాళహస్తీ రాహుకేతు పూజ, 25న శ్రీశైలం శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి కల్యాణం, 26న శ్రీభ్రమరాంబ అమ్మవారికి ఖడ్గమాల కుంకుమార్చన, 30న అనంత లక్ష్మీసత్యవతీ శ్రీసత్యనారాయణస్వామి కల్యాణం, 31న అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం, ఫిబ్రవరి 3న వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం చుట్టూ 7 ప్రదక్షణలు మాదిరిగా గూడెంలో ఏర్పాట్లు, సాయంత్రం స్వామి కల్యాణం, 7న శ్రీవిఘ్నేశ్వరస్వామి కల్యాణం, 8న వినాయక విజయ హోమాలు, 11న సింహాచల శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం, 24న ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం, 28న కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి కల్యాణం, 29న కాణిపాక వినాయక విశిష్ట గణపతి హోమం నిర్వహిస్తారని మంత్రి కొట్టు వివరించారు.

ఏలూరులో సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు


సీపీఎం రాష్ట్ర సమావేశాల్లో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఏలూరు (టూటౌన్): ఏలూరులో రెండు రోజుల పాటు జరిగే సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు స్థానిక శ్రీ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. పర్యవేక్షకులుగా సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఎంఏ బేబీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రజాసమస్యలు, పరిణామాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశాలలో సీపీఎం రాష్ట్ర నాయకులు, అన్ని జిల్లాల నుంచి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు.

FORM NO.14
(See Regulation 33(2))
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No.430 of 2019 in OA No.202 of 2019
Union Bank of India (e-Corporation Bank),
Main Branch, Eluru, W.G. District
Versus
Mrs. Yalamarthi Naga Venkata Lakshmi & others
To
(CDR-3) Mr. Alapati Bala Krishna, S/o. Sri Basavaiah, D.No.4-14, Battevaram, Vegiwada, Pedavegi Mandal, West Godavari District-534435.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/202/2019 an amount of Rs.28,77,082/- (Rupees Twenty Eight Lakhs Seventy Seven Thousand Eighty Two Only) along with pendentelite and future interest @ 10.90% p.a. with monthly rests w.e.f. 01/03/2019 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 23.01.2024 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date12/12/2023
(B.N.S.V.S.K. BANGARRAJU), Recovery Officer



వ్యాపార కేంద్రంగా ఏలూరు దినదినాభివృద్ధి

కార్పొరేట్ సంస్థలకు దీటుగా స్థానిక వ్యాపారాలు

ఏలూరు (టూటౌన్): ఒకప్పుడు చిరువ్యాపారాలకే పరిమిత మైన ఏలూరు నేడు కార్పొరేట్ నగరాలకు దీటుగా వ్యాపార రంగంలో కొత్త పుంతలను తొక్కుతూ నవ్యతను సంతరించుకుంటుంది. విజయవాడ కేంద్రానికి దగ్గరగా ఉండటంతో ఒకప్పుడు ఈ ప్రాంత ప్రజలు వస్త్రాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, జ్యుయెలరీ, ఆటోమొబైల్, వైద్యం, లగ్జరీ హోటల్స్, ఫుడ్ కొరకు విజయవాడ వెళ్లేవారు. అయితే కొంత కాలంగా ఏలూరులో వ్యాపార రంగం విస్తరించడం ప్రారంభించింది. దీంతో పలు కార్పొరేట్ సంస్థలు వరుసగా ఏలూరుకు క్యూకట్టాయి. వస్త్ర దుకాణాలు, మాల్స్, ఆస్పత్రులు, సర్జికల్స్, ఆటోమొబైల్ వంటి దుకాణాలు వంటివి మార్కెట్‌లోకి తరలివచ్చాయి. కార్పొరేట్ సంస్థలకు దీటుగా స్థానిక వ్యాపార సంస్థలు కూడా పోటీగా తమ వ్యాపారాలను విస్తరించాయి. దీంతో ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. స్థానికంగా ఉన్న రుక్మిణీ సిల్క్స్, హోటల్ ఎన్, హీరో షోరూం, శ్రీ కృష్ణ హాస్పిటల్, సిద్ధిసాయి డయాబెటిక్ హాస్పిటల్, రెడ్ బకెట్ బిర్యానీ, ఎస్ఆర్, బర్మా సర్జికల్స్, హేలాపురి రియల్ ఎస్టేట్ వంటి వ్యాపార సంస్థలు ప్రజల్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. దీంతో ఏలూరు. పరిసర ప్రాంతాల ప్రజలు గతానికి భిన్నంగా విజయవాడ వంటి నగరాలకు క్యూకట్టడం తగ్గించి స్థానికంగానే కొనుగోళ్లను చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.


కొనుగోలుదారులతో సందడిగా ఏలూరులోని ఓ వస్త్ర దుకాణం



ఏలూరులోని ఓ వస్త్ర దుకాణం

కస్టమర్లకు మెరుగైన సేవలు



సాయి స్వర్ణ హీరో షోరూమ్ ద్వారా కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తున్నాం. కస్టమర్ల కోసం పలు రకాలైన ఆఫర్లను, అత్యంత సులువైన ఫైనాన్స్ స్కీంలు అందుబాటులో ఉన్నాయి. సంక్రాంతి సందర్భంగా ఈ ఏడాది ప్రత్యేక ఆఫర్లను అందజేస్తున్నాం. స్థానిక షోరూమ్‌లోనే కాకుండా బీఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేశాం. ఈ ఏడాది అమ్మకాల్లో వృద్ధి సాధించగలమనే నమ్మకం ఉంది.

– ఏవీ సోమేశ్వరరావు, జీఎం, సాయిస్వర్ణ హీరో షోరూమ్

పేదల కోసం ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ



మా హాస్పిటల్ ఏర్పాటుచేసి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏలూరు కేంద్రంగా ప్రతి నెలా రెండో శనివారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం. ఉచితంగా వివిధ పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నారు. సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టాం. మోకాళ్ల నొప్పులకు పీఆర్‌పీ థెరపీ సేవలు ఉచితంగా అందిస్తున్నాం.

– డాక్టర్ బి.కృష్ణ, ట్రామా స్పైన్ రీప్లేస్‌మెంట్ సర్జన్, ఏలూరు


స్టార్ హోటల్స్ కంటే మిన్నగా సేవలు



స్టార్ హోటల్స్ కంటే మిన్నగా ఏలూరు నగరంలో హోటల్ ఎన్ గ్రూపు ద్వారా సేవలు అందిస్తున్నాం. సామాన్యులకు స్టార్ హోటల్స్‌లో దొరికే సౌకర్యాలను తక్కువ ధరలకే అందిస్తున్నాం. మా గ్రూపు ఆఫ్ కంపెనీస్ ద్వారా పలు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆపదలో ఉన్న బాధితులకు ఆర్థిక సహకారం చేయడం, పేదలకు ఉచిత వైద్యం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

– నారా శేషు, డైరెక్టర్, ఎన్ హోటల్స్, ఏలూరు

60 ఏళ్లుగా వస్త్ర వ్యాపారంలో..



మేము 60 ఏళ్లుగా వస్త్ర వ్యాపార రంగంలో ఉన్నాం. గతంలో సవిత్ర సిల్క్స్ పేరిట ఉన్న వ్యాపారాన్ని ఆధునికీకరించి రుక్మిణీ శిల్క్స్ పేరుతో కొనసాగిస్తున్నాం. కార్పొరేట్ సంస్థలు ఇచ్చే బంపర్ ఆఫర్లు, డ్రాలు, గిఫ్ట్స్, హీరోయిన్‌లతో ప్రారంభోత్సవాలు వంటి ఖర్చులను తగ్గించుకుని సాధ్యమైనంత మేరకు వినియోగదారులకే లబ్ధి చేకూరేలా అమ్మకాలు సాగిస్తున్నాం. పండుగలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లు కొనసాగిస్తున్నాం.

– ఎస్.పార్థసారథి, ప్రొప్రైటర్, రుక్మిణీ శిల్క్స్, ఏలూరు